క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు



అక్కయ్యపాలెంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

సీతంపేట: సార్వత్రిక క్రీస్తు సంఘం, విశాఖపట్నం స్త్రీల సమాజం ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం కూడలి వద్ద సోమవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. పాదచారులకు, వాహన చోదకులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ట్రస్టు వ్యవస్థాపకుడు పి.డి.సుందరరావు సేవాభావాన్ని స్ఫూర్తిగా తీసుకుని చలివేంద్రం ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అతిథులుగా సుజాత, జాన్సన్, సంస్థ ప్రతినిధులు షీబాదేవి, ధరణి, రూతు తదితరులు పాల్గొన్నారు.

27న అభినందన సభ



కరపత్రం ఆవిష్కస్తున్న రజక సంఘాల నాయకులు

సీతమ్మధార: ఉత్తరాంధ్ర రజక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 27న విశాఖలో ఎన్‌డీఏ కూటమి నాయకుల అభినందన సభ జరుగుతుందని రజక ఫెడరేషన్ మాజీ చైర్మన్ రాజమండ్రి నారాయణ తెలిపారు. స్థానిక సింధూర ఫంక్షన్ హాల్‌లో సోమవారం కార్యక్రమ కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. రమణమూర్తి, రజక సాధికార పార్లమెంట్ యూత్ కన్వీనర్ చీపురుపల్లి వెంకట సత్యస్వరూప్, కోడూరు సత్యనారాయణ, ఎల్లంకి కృష్ణ, సగరపు రమణ, ఉమ్మడి అనకాపల్లి జిల్లా రజక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

20న అన్నమాచార్య సంకీర్తన పోటీలు



పోటీల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శేషాచార్యులు, నిర్వాహకులు

మురళీనగర్: ఈ నెల 20న అన్నమాచార్య సంకీర్తన పోటీలు నిర్వహించనున్నట్లు శృతి లయ భక్తి సంగీత సేవా సంస్థ వ్యవస్థాపకుడు వి.ప్రభాకర్ తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్, సూపర్ సీనియర్స్ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. ఎన్‌జీజీవోస్ కాలనీలోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో పోటీల పోస్టర్‌ను అర్చకుడు శేషాచార్యులు ఆవిష్కరించారు. వివరాలకు 92466 22563 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎంఎస్ మాధవ్, ఆధ్యాత్మిక వేత్త ఎంవీ రాజశేఖర్, కన్వీనర్ సత్యనారాయణ, కె.రాజు, మస్తాన్ రెడ్డి పాల్గొన్నారు.

రైతుబజార్ స్టాళ్లకు డ్రా



రైతుకు స్టాల్ టోకెన్ ఇస్తున్న ఈవో కృష్ణమూర్తి

సీతమ్మధార: సీతమ్మధార రైతుబజార్‌లో సోమవారం మొత్తం 140 స్టాళ్లకు డ్రా తీశారు. ఉదయం, సాయంత్రం బజార్ల రైతులకు స్టాళ్ల టోకెన్లను రైతుబజార్ ఈవో కృష్ణమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విధిగా వారికి కేటాయించిన స్టాళ్లలోనే బుధవారం నుంచి విక్రయాలు చేయాలని సూచించారు. స్టాళ్లు ఉన్న రైతులు నేల మీద కూరగాయలు విక్రయించరాదని కోరారు. కార్యక్రమంలో సహాయకుడు సతీష్, రైతులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన మురుగు నీరు



ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వెనుక రోడ్డులో లీకవుతున్న మ్యాన్‌హోల్

సీతమ్మధార: జీవీఎంసీ 24వ వార్డులోని పలు ప్రాంతాల్లో యూజీడీ మ్యాన్ హోల్స్ పొంగి మురుగు నీరు రోడ్లపైకి చేరుతోంది. ప్రతి రోజూ ఎక్కడో ఒక చోట ఇలా జరుగుతున్న జీవీఎంసీ యూజీడీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వెనుక స్వాతి ప్రమోటర్స్ రోడ్డులో మ్యాన్‌హోల్ పొంగి మురుగు బయటకు ప్రవహించడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు పరిశీలించి యూజీడీ లీకేజీని అరికట్టాలని కోరుతున్నారు.



చిరస్మరణీయుడు అంబేడ్కర్

- దాదాసాహెబ్ జయంతి వేడుకల్లో వక్తలు
- వాడవాడలా ఘన నివాళులు



ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీఎండీ పృథ్వీతేజ్



51వ వార్డులో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీతంపేట: భారత రాజ్యాంగ నిర్మాత, చిరస్మరణీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. వాడవాడలా అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజలు, రాజకీయ నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు నివాళులర్పించారు. రామాటాకీస్ రోడ్డులోని ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి జ్యోతి ప్రజ్వలన చేసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించారు. ఆమె మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, భారత రాజ్యాంగ రూపకల్పనకు చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో వైద్యులు మాధవి, శ్రీలక్ష్మి, మనోజ్, కల్యాణి, సౌజన్య, జూనియర్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

- సీతంపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు.

కృషీవలుడు అంబేడ్కర్

సీతమ్మధార: స్థానిక ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి సీఎండీ, సంస్థ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పృథ్వీతేజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, న్యాయశాస్త్ర కోవిదుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప సంఘ సంస్కర్తగా అంబేడ్కర్ చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రాజెక్ట్స్ బి.రామచంద్ర ప్రసాద్, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.సుమన్ కల్యాణి, జె.శ్రీనివాసరావు, టి.వి.ఎస్.ఎన్.మూర్తి, బి.అశోక్‌కుమార్, పి.వెంకటేశ్వరరావు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో..

బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని బీజేపీ ఉత్తర కార్యాలయంలో ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్ వంటి గొప్ప వ్యక్తుల మార్గాన్ని అనుసరించాలని సూచించారు. కూటమి నాయకులు బంగారు రాజు, పోతురాజు, జామి శ్రీను, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

49వ వార్డులో..

మద్రిపాలెం: జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు సూచనల మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు, వార్డులోని గిరిజన నగర్, ఎన్‌జీజీవోస్ కాలనీల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జై భీం అంటూ నినాదాలు చేశారు. రవికుమార్, కె.రామరెడ్డి, కూన ఢిల్లీరావు, రొంగలి చంద్రమౌళి, శివరామ ప్రసాద్, చిన్నారావు, రామకృష్ణ, ప్రశాంత్, నాగరాజు, కిశోర్,స రస్వతి, మంగ తదితరులు పాల్గొన్నారు.

51వ వార్డులో..

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ సూచనల మేరకు నాయకులు 51వ వార్డు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పైడి శ్రీనివాసరావు, బి.తిరుమలరావు, నూకరాజు, లక్ష్మణ్, శ్యామ్, చిన్నిభాను, ధర్మవతి, రాణి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేత్ర వైద్యశాలలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ మీనాక్షి

దళితుల ఆశాజ్యోతి

కంచరపాలెం: జీవీఎంసీ 48వ వార్డు బర్మాక్యాంప్‌లో వైఎస్సార్‌సీపీ, దళిత సంక్షేమ సమతా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కర్రి రామారెడ్డి మాట్లాడుతూ బాబాసాహెబ్ సేవలను కొనియాడారు. ముందుగా 12 గ్రామాల ఐక్యవేదికగా ఏర్పడి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు హక్కులు కల్పించిన మహనీయుడని, దళిత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని అన్నారు. అనంతరం వృద్ధులు, పిల్లలకు పండ్లు, రొట్టెలు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. గొర్లె అప్పారావు, హేమంత్‌కుమార్, మురళీకృష్ణ, రామకృష్ణ, మహేష్, సుదర్శన్‌రావు, చంటి పాల్గొన్నారు.

46వ వార్డులో..

జీవీఎంసీ 46వ వార్డు తాటిచెట్లపాలెం సంజీవయ్య కాలనీలో దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథి నేషనల్ పోర్ట్ ట్రస్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన చలివేంద్రాన్ని ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ బాబ్జీ, నాయకులు జాన్, సునీల్, లక్ష్మి లావణ్య, వేణు, గోపాల్, రవణ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్, వైశాఖి స్పోర్ట్స్ పార్కుల్లో..

మురళీనగర్: మురళీనగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సనపల భానుప్రకాష్ ఆధ్వర్యంలో వాకర్స్ పార్కులో అంబేడ్కర్ చిత్రపటానికి డిస్ట్రిక్ట్-101 గవర్నర్ కె.ద్వారకానాథ్ పూలమాల వేసి నివాళులర్పించారు. పూర్వ అధ్యక్షుడు ఎస్.బుచ్చయ్య, వాకర్స్ ఇంటర్నేషనల్ అదనపు సెక్రటరీ జనరల్ ఆర్.సత్యనాథం, వాకర్స్ క్లబ్ కార్యదర్శి సిహెచ్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

- మురళీనగర్ వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు పి.ప్రభావతి ఆధ్వర్యంలో వైశాఖి స్పోర్ట్స్ పార్కు వనితా భవన్‌లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. కార్యదర్శి ఎం.జయ తదితరులు పాల్గొన్నారు.

కైలాసపురం అంబేడ్కర్ ఉద్యానవనంలో..

తాటిచెట్లపాలెం: కార్గో హ్యాండ్లింగ్ డివిజన్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కైలాసపురంలోని అంబేడ్కర్ ఉద్యానవనంలో బాబాసాహెబ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్, సీనియర్ డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ సిహెచ్.అవతారం నాయుడు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి మార్గదర్శిగా అంబేడ్కర్ నిలిచారన్నారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ప్రవీణ్‌కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు మచ్చ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పెనుమాల లింగమూర్తి, అడిషనల్ సెక్రటరీ ఎస్.శంకరరావు, కోశాధికారి డి.ఈశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఎం.కొండలరావు, డి.గురుమూర్తి, సోమేశ్వరరావు, రామచంద్రరావు, ఆర్.పైడిరాజు, ఎం.శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.



49వ వార్డులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మహిళా వాకర్స్ సభ్యులు, విద్యార్థులు

మురళీనగర్: మాధవధార మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలభాను విద్యాలయంలో పాలిసెట్ కోచింగ్ విద్యార్థులతో కలిసి అధ్యక్షురాలు కె.మాధవి అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. బి.ఆర్.అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని వాకర్స్ డిస్ట్రిక్ట్-101 గవర్నర్ కె.ద్వారకానాథ్ పిలుపునిచ్చారు. డిప్యూటీ గవర్నర్ పల్లా చంద్రమౌళి, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.మాధవి, పి.కమల, మాధవి లత, తులసిప్రభ, ఎం. మహాలక్ష్మి, పి.యశోదసుధ, బాలభాను విద్యాలయం ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్.రమణమూర్తి, తెలుగు ఉపాధ్యాయిని ప్రవీణ పాల్గొన్నారు.

- మురళీనగర్ శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ సంస్థ వ్యవస్థాపక చైర్‌పర్సన్ కుప్పిలి కీర్తి పట్నాయక్ ఆధ్వర్యంలో బిర్లా కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



46వ వార్డులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న గొర్లె చందు



బీజేపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



మురళీనగర్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు



48వ వార్డులో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న కర్రి రామారెడ్డి



అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వీపీఏ ట్రాఫిక్ విభాగం అధికారులు

రాజ్యాంగాన్ని చదవండి



పాలిటెక్నిక్ కాలేజీలో అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్జేడీ నిర్మల్ కుమార్

మురళీనగర్: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రతిని ప్రతి పౌరుడు తప్పక చదవాలని సాంకేతిక విద్యా శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ పి.నిర్మల్ కుమార్ ప్రియ సూచించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా పాలిటెక్నిక్ కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగంలో పేర్కొన్న పౌరుల హక్కులు, బాధ్యతలను ప్రతి వ్యక్తి తెలుసుకోవాలన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నారాయణరావు మాట్లాడుతూ అంబేడ్కర్ గొప్ప మానవతావాదిగా సర్వ మానవ సమానత్వం కోసం తన జీవితాంతం కృషి చేశారన్నారు. విద్యార్థులు, అధ్యాపకులకు రాజ్యాంగం పుస్తకాలను పంపిణీ చేశారు. నిర్వహణ కమిటీ అధ్యక్షుడు, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి జె.రాజేంద్రప్రసాద్, రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ నల్లా గంగాధర్, గైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరమణ, జానకీరామ్, ఎస్వీ రమణ, వివిధ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బుల్లయ్య కళాశాల విద్యార్థులకు సత్కారం



విద్యార్థులను సత్కరిస్తున్న ఆచార్య బాలమోహన్‌దాస్, షిరీన్ రెహమాన్

సీతంపేట: వాతావరణంలో సమతుల్యత కోసం సముద్ర తీరంలో గడ్డి మైదానాలు ఏర్పాటు చేసి భారతదేశం తరఫున 'ది క్లెమైట్ ట్యాంక్ యాక్సిలేటర్' పోటీలో గెలిచి అమెరికాలో 10 రోజుల ఫెలోషిప్, వెయ్యి డాలర్ల బహుమతి సొంతం చేసుకున్న బుల్లయ్య కళాశాల విద్యార్థులను చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఘనంగా సత్కరించింది. డాక్టర్ షిరీన్ రెహమాన్ ఆధ్వర్యంలో కళాశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆచార్య వి.బాలమోహన్‌దాస్ చేతుల మీదుగా ప్రైజ్‌మనీ గెలుచుకున్న విద్యార్థులు టి.హర్షిత, ఎ.తేజాంబిక్, ఎం.అశ్విని, జె.కార్తికేయ నారాయణ్, మెంటార్లు మాధవి, శైలజలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు ఈ ప్రాజెక్టు చేపట్టడం, అంతర్జాతీయ వేదికపై బహుమతి గెలుపొందడం అభినందనీయమన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలను డిస్పోజ్ చేసే విషయంపై విద్యార్థులు పరిశోధనలు చేయాలని సూచించారు. షిరీన్ రెహమాన్ మాట్లాడుతూ కాలుష్యంపై ఇప్పటికే పోరాడుతున్నామని, వాతావరణ పరిరక్షణకు బుల్లయ్య కాలేజీ విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టు నచ్చడంతో వారిని సత్కరించామన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ జి.మధుకుమార్, ప్రిన్సిపాల్ జి.ఎస్.కె.చక్రవర్తి, ఆచార్య శివరామకృష్ణ, సోమేశ్వరరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేసవి నేస్తం వచ్చిందోచ్..

జోరుగా తాటిముంజల విక్రయాలు



సీతమ్మధారలో రోడ్డు పక్కన విక్రయిస్తున్న తాటిముంజలు

సీతమ్మధార: వేసవి నేస్తం తాటి ముంజలు వచ్చేశాయి. 14వ వార్డు సీతమ్మధార, బాలయ్యశాస్త్రి లేఅవుట్ వద్ద గల రోడ్డు మీద తాటి ముంజలు విక్రయిస్తున్నారు. విశాఖలోని తగరపువలస, ఆనందపురం, విజయనగరం జిల్లా భోగాపురం, బూడపు వలస, కుమిలి తదితర ప్రాంతాల నుంచి తెచ్చిన తాటి ముంజలను విశాఖలోని పలు ప్రాంతాలకు జోరుగా విక్రయిస్తున్నారు. నగరంలో ఎండల మండిపోతున్న నేపథ్యంలో తాటిముంజలు రావడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీటిని తినడం ద్వారా వేసవి తాపం తగ్గించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ప్రజలు తాటి ముంజలను కొనేందుకు మక్కువ చూపుతున్నారు. ఎండలు మరింత పెరిగితే తాటిముంజల వ్యాపారం జోరుగా సాగుతుందని భావిస్తున్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

సీతమ్మధార: జీవీఎంసీ 14వ వార్డు గణేష్‌నగర్‌కు చెందిన శ్రీగణేష్ సేవా సంఘం, త్రిముఖ విఘ్నేశ్వర పంచాయతన దేవాలయ అధ్యక్షుడు టి.ఎస్.ఎన్.మూర్తి ఒకే రోజు నాలుగు పురస్కారాలు అందుకున్నారు. మదర్ థెరిసా సేవా సంస్థ 'సేవా రత్న 2025', ప్రతిభా సాంస్కృతిక సేవా సంస్థ 'ఆణిముత్యం', గ్లోబల్ ఫౌండేషన్ 'సేవా జ్యోతి', ప్రోత్సాహం స్వచ్ఛంద సంస్థ 'బహుముఖ ప్రజ్ఞాశాలి' జీవిత సాఫల్య పురస్కారాలను ఉత్తమ సేవలకు గానూ ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం మూర్తిని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

మజ్జిగ పంపిణీ



పాదచారులకు మజ్జిగ అందిస్తున్న సీఐ చంద్రశేఖర్, లాయర్ సుకుమార్

కంచరపాలెం: జీవీఎంసీ 54వ వార్డు ఐటీఐ జంక్షన్ దరి సూర్యనగర్‌లో త్రీస్టార్ వాకర్స్ క్లబ్ నూతన కార్యాలయంలో సోమవారం లైబ్రరీ ప్రారంభోత్సవంలో భాగంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీనిని కంచరపాలెం సీఐ వి.చంద్రశేఖర్ ప్రారంభించి పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు, లాయర్ పెతకంశెట్టి సుకుమార్(సిల్వర్ డోనర్), అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, రమేష్‌కుమార్, కిషోర్‌కుమార్, ఇమ్మానుయేల్, ఏఎల్ నరసింహారావు, టీడీపీ వార్డు అధ్యక్షుడు కార్తీక్, కమిటీ సభ్యులు, సీనియర్ వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అప్పన్న ప్రచార సమాఖ్య సభ్యులు

మద్రిపాలెం: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం శ్రీ సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య ఆధ్వర్యంలో 51వ వార్డు మాధవధార ప్రధాన రహదారిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో అంబేడ్కర్ ఐడియాలజీపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు సనపల నారాయణస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ పీతల అర్జున్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా చదివి ఆచరణలో పెట్టే విద్యార్థులు అంబేడ్కర్ జీవిత చరిత్రను తెలుసుకున్నవారవుతారన్నారు. ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్, సనపల వరప్రసాద్, హాస్టల్ వార్డెన్ గిరీశ్వరి, ముఖ్య అతిథితో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. సమాఖ్య సభ్యులు రమణ, సనపల ధనుంజయస్వామి పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ సభ్యులు, విద్యార్థులు

సీతంపేట: రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని, వీటిపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో హ్యూమన్ రైట్స్‌పై రూపొందించిన లఘుచిత్రాల స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన ఏడు లఘుచిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ, వాటిపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులను అభినందించారు. హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వపు హక్కు, స్వేచ్ఛా హక్కు, దోపిడీ నుంచి రక్షణ, మతం, భాష, సంస్కృతి కాపాడుకునే హక్కు ఉందని, వీటిని పరిరక్షించాల్సిన బాధ్యత హ్యూమన్ రైట్స్ డిఫెండర్స్‌పై ఉందన్నారు. 26 ఏళ్లుగా మానవ హక్కుల పరిరక్షణకు కౌన్సిల్ కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ ప్రతినిధులు ఎన్.వెంకటేశ్వరరావు, సిహెచ్.సత్యనారాయణ, ఎస్.వి.రమణ, గుండు అప్పలరాజు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలు



బాక్సింగ్ పోటీల విజేతలతో అతిథులు, అబా సభ్యులు

కంచరపాలెం: అమెచ్యూర్ బాక్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర(అబా) 7వ రాష్ట్ర బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలు సోమవారంతో ముగిశాయి. విశాఖ బాక్సింగ్ అసోసియేషన్, నగర్ బాక్సింగ్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులుగా కైలాసపురం మధుసూదన్ నగర్‌లో పోటీలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 మంది బాక్సర్లు వివిధ విభాగాలు, బరువు విభాగాల్లో పాల్గొని ప్రతిభ చూపారు. ముఖ్య అతిథి ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సుధాకర్ విజేతలకు బహుమతులు అందజేశారు. విజేత బాక్సర్లు ఈ నెల హైదరాబాద్‌లో జరిగే బీడీఎఫ్ఐ నేషనల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో అబా అధ్యక్షుడు రఘురామ్, కార్యదర్శి వాసుపల్లి అమ్మోరు, ఎన్‌పీటీఈ పోర్ట్ వర్కింగ్ అధ్యక్షుడు బి.వెంకట్, పోర్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు, రూబెన్, బి.శ్రీనివాస్, బి.కనకరాజు, టీవీఎస్ అనిల్‌కుమార్, రిఫరీలు-న్యాయమూర్తులు డాక్టర్ సునీల్, సతీష్, గణేష్, రాము తదితరులు పాల్గొన్నారు.